WWW.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక

ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

22-12-2025



3

## గాంధీ పేరు తొలగింపుకు వ్యతిరేకంగా.. ఎమ్మెల్యే పాయం రాస్తారోకో

జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాల కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు.

# ఖమ్మం నగరానికి శిల్పకళా వైభవం



## 5.04 ఎకరాల్లో శిల్పరామం ఏర్పాటుకు రంగం సిద్ధం

- ఖమ్మం నడిబొడ్డున కొలువుదీరనున్న సాంస్కృతిక వేదిక
- ఖమ్మం కీర్తి కిరీటంలో మరో మణిహారం..
- శిల్పరామం నిర్మాణానికి భూమి కేటాయింపు
- పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా శిల్పరామం ప్రాజెక్టు
- ముఖద్వార నమూనాపై మంత్రి తుమ్మల ఆదేశాలు

“

ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, నగరవాసులకు మరో అద్భుతమైన కానుకను అందించబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర వారసత్వ సంపదను, సంప్రదాయ కళలను భావి తరాలకు అందించడంతో పాటు, స్థానిక కళాకారులకు ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో నగరంలో ‘శిల్పరామం’ ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఐదెకరాలకు పైగా భూమిని కేటాయించడంతో పాటు, పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడం జిల్లా సాంస్కృతిక రంగంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.ఖమ్మం నగర అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది.

### మంత్రి చొరవతో...

జిల్లా కేంద్రంలో సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, సంప్రదాయ హస్తకళలకు వేదికగా నిలిచే ‘శిల్పరామం’ నిర్మాణానికి మార్గం సుగమ మైంది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రత్యేక చొరవతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పట్టాలెక్క బోతోంది. ఖమ్మం అర్బన్ మండలం ఖానాపురం హవేలీ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 94, 234లో గల 5.04 ఎకరాల ప్రభుత్వ భూమిని శిల్పరామం నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించింది.

### ప్రదర్శనకారులకు వేదిక

ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక శిల్పులు, హస్తకళాకారులు , జానపద కళారూపాల ప్రదర్శనకారులకు ఒక శాశ్వత వేదిక లభించనుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రజల మధ్య సంస్కృతి వారధిగా శిల్పరామం నిలవనుంది. తెలంగాణ విశిష్టతను చాటిచెప్పే సంప్రదాయ వస్తువుల ప్రదర్శన, అమ్మకాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది వేదిక కానుంది.

6

ఖమ్మం మహా



5

## గాడ్సే వారసులకు గాంధీ అంటే గిట్టదు

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసత్వాన్ని పుణికిపుచ్చుకుందని, ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలే అందుకు నిలువెత్తు సాక్ష్యాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.



3

## సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి

మండలం లోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే విశాలను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సన్మానించారు.




## తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

తన ఎదుగుదలను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని పార్టీ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు.

7

## నాయకన్ గూడెం చెరువులో చేప పిల్లలు విడుదల



**కూసుమంచి, మహా:** తెలంగాణ ప్రభుత్వం ఉచితంగా పంపిణి చేస్తున్న చేప పిల్లలను కూసుమంచి మండలం, నాయకన్ గూడెం గ్రామంలో మాదిగ కుంటలో ఆదివారం సర్పంచ్ కంచర సైదమ్మ, ఉపసర్పంచ్ మారోజు బీష్మాచారి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సముచిత న్యాయం చేస్తున్నారని, మత్స్యకారులకు అండగా ఉండేందుకు చేప పిల్లలను పంపిణి చేరడం జరిగిందన్నారు. వార్డు సభ్యులు దొంతగాని నరసయ్య, మల్సూర్, కంచర్ల పవన్ రెడ్డి, కిన్నెర సైదులు, తిప్పర్తి సైదులు, సంతోష్, దేశబోయిన ఏడుకొండలు గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏఎంసీ వైస్ చైర్మన్ సురేష్‌కు మాతృవియోగం

**నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు**



**కూసుమంచి, మహా:** నేలకొండపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్, కూసుమంచి మండలం చేగొమ్మ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండపర్తి సురేష్ తల్లి కొండపర్తి పద్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయాన్ని తెలుసుకున్న కూసుమంచి క్యాంప్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపూసల సీతారాములు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చేగొమ్మ గ్రామానికి వెళ్ళి పద్మ భౌతికాయానికి నివాళులర్పించారు. పద్మ ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలియజేశారు. సురేష్ తో మాట్లాడి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కంచర్ల జీవన్ రెడ్డి, పెండ్ర అంజయ్య, మాజీ సర్పంచ్ చాట్ల పరశురాం, శేఖర్ రెడ్డి, సురభి నాయక్, కుమార్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పీకేఓసి డిప్ సైట్ సింగరేణికే కేటాయించాలని ఎమ్మెల్యే పాయంకు ఐఎఫ్టీయూ వినతి



**మణుగూరు, మహా :** మణుగూరు ఏరియా సింగరేణి మనుగడకు పీకేఓసి డిప్ సైట్‌ను తప్పనిసరిగా సింగరేణికే కేటాయించాలని, అలాగే ఆదివాసీ, గిరిజన గ్రామాల అభివృద్ధి, సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతన పెంపు, కాలనీ మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని ఐఎఫ్టీయూ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఐఎఫ్టీయూ ఆధ్వర్యంలో ఆదివారం పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు ఆయన నివాసంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్‌డి నాసర్ పాషా మాట్లాడుతూ.., మణుగూరు ప్రాంత అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని, ఇది జగమెరిగిన సత్యమన్నారు. ప్రస్తుతం ఉన్న గనులు మూతపడే పరిస్థితి ఏర్పడుతుండటంతో కొత్త గనులకు అనుమతులు, ఉన్న గనుల విస్తరణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

## సింగరేణి సంబరాలకు నిధుల కోత..

**మణుగూరు, మహా:** డిసెంబర్ 23వ తేదీన నిర్వహించనున్న సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు యాజమాన్యం భారీగా నిధుల కోత విధించడం అన్యాయమని ఐఎన్‌టీయూసీ మణుగూరు ఏరియా నాయకులు తీవ్రంగా ఖండించారు. అన్ని ఏరియాలకు పరిమితంగా నిధులు విడుదల చేస్తూ కార్పొరేట్ కార్యాలయం ఉత్తర్వులు జారీ చేయడంపై సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ఆదివారం జరిగిన ఐఎన్‌టీయూసీ సమావేశంలో మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ వి కృష్ణంరాజు మాట్లాడారు. కంపెనీలో అత్యధిక ఉత్పత్తి సాధిస్తున్న ఏరియాల్లో మణుగూరు ముందంజలో ఉందన్నారు.

# సామాన్యుడికి ‘గ(గు)డ్డు’ కాలం

**అశ్వారావుపేట, మహా :** కోడి గుడ్ల ధరలు రోజురోజుకు పెరుగుతూ సామాన్య ప్రజలపై భారంగా మారుతున్నాయి. కొద్ది నెలల క్రితం బహిరంగ మార్కెట్‌లో రూ.5 నుంచి రూ.6 మధ్యలో విక్రయమైన కోడి గుడ్డు ధర ప్రస్తుతం రూ.8కు చేరింది. హోల్‌సేల్ మార్కెట్‌లో ఒక్కో కోడి గుడ్డు రూ.7.30 వరకు పలుకుతోంది. పౌల్ట్రీ రంగ చరిత్రలోనే ఇదే అత్యధిక ధరగా పౌల్ట్రీ రైతులు, వ్యాపారులు చెబుతున్నారు. గతంలో 30 కోడి గుడ్లు రూ.160 నుంచి రూ.170 వరకు లభించేవి. ప్రస్తుతం అదే సంఖ్యలో గుడ్లు రూ.210 నుంచి రూ.220 వరకు హోల్‌సేల్ మార్కెట్‌లో విక్రయమవుతున్నాయి. నాటు కోడి గుడ్ల ధర అయితే ఒక్కోటి రూ.15 వరకు చేరింది. ప్రస్తుతం హోల్‌సేల్‌లో రూ.7.30, రిటైల్‌లో రూ.8, కొన్ని గల్లీ దుకాణాల్లో అయితే రూ.9కి కూడా కోడి గుడ్లు విక్రయమవుతున్నాయి. ఈ ధరలు మరో రెండు నెలల పాటు కొనసాగవచ్చని అంచనా వేస్తున్నారు. ఉత్పత్తి పెరిగితేనే ధరలు తగ్గే అవకాశం ఉంటుందని పౌల్ట్రీ రంగ ప్రతినిధులు స్పష్టం చేస్తున్నారు.

### డిమాండ్‌కు తగిన ఉత్పత్తి లేకపోవడమే కారణం

పౌల్ట్రీ పరిశ్రమ ప్రతినిధులు వివరిస్తూ.. గతంలో తెలుగు రాష్ట్రాల్లో రోజుకు సుమారు 8 కోట్ల కోడి గుడ్లు ఉత్పత్తి అయ్యేవని తెలిపారు. అయితే దాణా, మక్కలు, చేపపొట్టు వంటి మేత ధరలు భారీగా పెరగడంతో చాలా మంది పౌల్ట్రీ రైతులు కోళ్ల ఫారాల నిర్వహణ నిలిపివేశారని చెప్పారు. దీని ప్రభావంతో గుడ్ల ఉత్పత్తి గణనీయంగా తగ్గిపోయింది. ఒకప్పుడు రోజుకు కనీసం 20 కోట్ల గుడ్లు కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉండేవని, ప్రస్తుతం అలాంటి పరిస్థితి లేదని వారు పేర్కొన్నారు.




**సామాన్యుడికి గ(గు)డ్డుకాలం**

**ధరల పెరుగుదలతో సామాన్య వినియోగదారుడి బడ్జెట్ పూర్తిగా తలకిందులైంది. రోజువారీ ఆహారంలో భాగంగా గుడ్లను వినియోగించే మధ్యతరగతి, పేద కుటుంబాలు గుడ్లు కొనాలంటే రెండుసార్లు ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా విద్యార్థులు, కూలీలు, చిన్న ఉద్యోగులు గుడ్లను ప్రోటీన్ వనరుగా భావిస్తారు. అలాంటి వారికి ఈ ధరలు మరింత భారంగా మారుతున్నాయి.**

## టీవీ9 రవికిరణ్ తండ్రి చిత్రపటానికి నివాళులు అర్పించిన పోలవరం ఎమ్మెల్యే

**అశ్వారావుపేట, మహా :** అశ్వారావుపేట టీవీ9 ప్రతినిధి రవికిరణ్ తండ్రి, దివంగత కొల్లి లాజర్ చిత్రపటానికి పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన రెండు నిమిషాలు మౌనం పాటించారు. దివంగత కొల్లి లాజర్ మరణం పట్ల ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సంతాపం వ్యక్తం చేస్తూ, రవికిరణ్ కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆయన ఆకాంక్షించారు.





## భక్తిశ్రద్ధలతో ముక్కోటి అధ్యయనోత్సవాలు

**బూర్గంపాడు (భద్రాచలం),మహా:** భద్రాచలం సీతారామ చంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాల్లో భాగంగా ఆదివారం శ్రీరామ చంద్రుడు కూర్మావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంతకు ముందు స్వామివారిని కూర్మవతారంలో అలంకరించి ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించి నిత్యకల్యాణమండపానికి తీసుకొచ్చారు. అక్కడ పూజా కార్యక్రమాల అనంతరం వేదపండితులు స్వామివారికి వేద విన్నపాలు సమర్పించారు.భద్రాచల శ్రీరాములోరి ఆలయ పరిసరాలు రామ నామంతో మార్మోగుతున్నాయి.

మహా పత్రిక
ANN తెలుగు

## గాంధీ పేరు తొలగింపుకు వ్యతిరేకంగా..

# ఎమ్మెల్యే పాయం రాస్తారోకో

**మణుగూరు, మహా :** జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మణుగూరు పట్టణంలో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు. పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు నాయకత్వంలో.., ప్రజా భవన్ కార్యాలయం నుంచి ప్రదర్శనగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్ వద్ద రోడ్డుపై బైఠాయించి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఉపాధి హామీ పథకం దేశ పేదల జీవనాధారం కాగా, ఆ పథకానికి మహాత్మా గాంధీ పేరు తొలగించడం ప్రజల మనోభావాలను దెబ్బతీసే చర్య అని ఖండించారు. గాంధీ పేరు తొలగించాలనే కుట్రలు, కుతంత్రాలతో పార్లమెంట్లో చేసిన బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలి. గాంధీ పేరు కొనసాగించాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు.అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో పూర్తిగా విఫలమైన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం, ప్రజల దృష్టిని మళ్లించేందుకు ఇటువంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని ఎమ్మెల్యే ఆరోపించారు. ప్రజల ఆత్మగౌరవాన్ని కించపరిచే ఈ



నిర్ణయాలను దేశ ప్రజలు రానున్న రోజుల్లో తగిన విధంగా బుద్ధి చెబుతారని హెచ్చరించారు. నిరసనలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షుడు శివ సైదులు, ఆలయ చైర్మన్ కూచిపూడి బాబు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సామ శ్రీనివాసరెడ్డి, పాల్వంచ రాములు, గాండ్ల సురేష్, దొబ్బల వెంకటప్పయ్య, పాతూరి వెంకన్న, రహీం పాష, కార్యకర్తలు, స్థానిక నాయకులు, పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా జననేత జగన్ జన్మదిన వేడుకలు



**నేలకొండపల్లి, మహా:** ఏపీ మాజీ సీఎం, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం మండలం లో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో జగన్ అభిమాన సంఘం జిల్లా నాయకులు తిరువాయిపాటి వెంకటేశ్వర్లు, చిదుముల జాన్రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కేక్ కట్ చేసి వేడుకలు ప్రారంభించారు. పట్టణం లో బాణాసంచాలు కాల్చి..స్వీట్లు పంపిణీ చేశారు. అల్పహారం ను పంపిణీ చేశారు. జై జగన్ నినాదాలు హోరెత్తించారు. ఈ కార్యక్రమంలో పసుపులేటి సైదులు. కిషోర్, శ్రీను, ఆజయ్ తదితరులు పాల్గొన్నారు. నాచేపల్లి కి చెందిన వీరాభిమాని కాకామాను మల్లిఖార్జున్రావు ఆధ్వర్యంలో హస్పిటల్ లో రోగులకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాలపంగు బాబురావు ఉన్నారు. మండల ట్రాలీ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల జేఏసీ అధ్యక్షుడు పసుపులేటి వెంకటచలమయ్య ఘనంగా నిర్వహించారు.

## జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు



**టేకులపల్లి – మహా:** టేకులపల్లి మండల కేంద్రంలోనీ బోడు రోడ్డు సెంటర్ లో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు భూక్య బాలాజీ, అంతోటి రాకేష్, ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వీర అభిమానులు టపాసులు కాలుస్తూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారుఅనంతరం సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు,పాలు,బ్రెడ్లు అందజేశారు. బోడ్ రోడ్ సెంటర్ లో వృద్ధులకు, బాలింతలకు పండ్లు,బ్రెడ్లు అందజేశారు ఈ కార్యక్రమంలో జగన్మోహన్ రెడ్డి వీరాభిమానులు, అంతోటి రాకేష్, అజయ్, బోడ నాగి, కాలే అభినయ్, బానోత్ రామస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## ఫిట్‌నెస్‌కు సైక్లింగ్ ఉత్తమ మార్గం

### జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కేంద్ర ప్రభుత్వం, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో అమలవుతున్న ఫిట్ ఇండియా మిషన్ కార్యక్రమంలో భాగంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో "ఫిట్ ఇండియా–సన్‌డే సైక్లింగ్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం కొత్తగూడెం పట్టణంలో సన్‌డే సైక్లింగ్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఆయన తెలిపారు. జిల్లాలోని వివిధ పాఠశాలల నుంచి విద్యార్థినీ, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఉత్సాహంగా విజయవంతం చేశారని అన్నారు. సైక్లింగ్ వంటి శారీరక వ్యాయామాల ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ప్రజల్లో ఫిట్‌నెస్‌పై అవగాహన పెంపొందించడం అలాగే ఫిట్ ఇండియా మిషన్‌లో భాగంగా సైక్లింగ్ కార్యకలాపాలను ప్రోత్సహించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ సెక్రటరీ నరేష్, సైక్లింగ్ అసోసియేషన్ సెక్రటరీ బీవీజీ కృష్ణ, నాగేశ్వర్ రావు, ఉదయ్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్లు కవిత, శైలజ, కాంచనపల్లి స్పోర్ట్స్ స్కూల్ హెడ్‌మాస్టర్ తదితరులు తెలిపారు.




## ఆరెగూడెం సర్పంచ్‌ను సన్మానించిన కేంద్ర మంత్రి

**నేలకొండపల్లి,మహా:** మండలం లోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డే విశాల ను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ సన్మానించారు. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని ఆరెగూడెం గ్రామ పంచాయతీ సర్పంచ్ వడ్డె విశాల ఆధ్వర్యంలో ఆదివారం ఏపీ లోని మంగళగిరి లో కేంద్ర మంత్రి చంద్రశేఖర్ ను, తన చాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సర్పంచ్, వార్డు సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోయిన శేషగిరి, వార్డు సభ్యులు చారీ. వడ్డె విజయ్, నవీన్, వినయ్, కోలేటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర సదస్సు విజయవంతం

### ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భానుప్రియ




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఈనెల 20వ తేదీన కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఇండియాన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.ఎల్.పీ.ఏ) రాష్ట్ర 5వ సదస్సును విజయవంతం చేసిన ప్రతీ ఒక్కరికీ ఐ.ఎల్.పీ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు న్యాయవాది భానుప్రియ కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ కొత్తగూడెం క్లబ్ లో ఏర్పాటు చేసిన ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదుల సదస్సుకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లాలోని న్యాయమూర్తులు, 33జిల్లాల న్యాయవాదులు వందలాదిగా హాజరై సదస్సును జయప్రదం చేశారని సదస్సు నిర్వహించుటకు సహకరించిన కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కీనేని సత్యనారాయణకు,న్యాయవాదులకు, మీడియా ప్రతినిధులకు ధ్యాన్యవాదాలు తెలిపారు. అదేవిధంగా ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లాలో బలోపేతం చేయుటకు కృషి చేస్తామని అసలు అంబేద్కర్ ఏం చెప్పాడు..? ఆయన దేశానికి ఏం చేశాడు..? నేటి పాలకులు ఏం చేస్తున్నారు అని నేటితరం యువత చర్చించుకోవాల్సిన అవసరం ఉందని అంబేద్కర్ అనగానే రాజ్యాంగం రాశాడు, రిజర్వేషన్లు ఇచ్చాడనే ఒక పరిమిత అర్థంలో చూస్తున్నారని అలా కాకుండా అంబేద్కర్ అంటరానితనం కులవివక్షపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. ఐ.ఎల్.పీ.ఏ న్యాయవాదులు గోపికృష్ణ, యెర్రా కామేష్, సాదిక్ పాషా, అంబటి రమేష్, మారపాక రమేష్ కుమార్, వడ్లకొండ హరి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం సరికాదు




**టేకులపల్లి – మహా:** టేకులపల్లి మండల కేంద్రంలోని బోడు రోడ్డు సెంటర్ మహాత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పేరు మార్పు కార్యక్రమాన్ని నిరసన తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్ మండల అధ్యక్షులు దేవా నాయక్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించా రు ప్రజలు గ్రామీణ ప్రాంతాలలో జీవనధారమైన గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చేసే ప్రయత్నంలో తీవ్రంగా తప్పుపడుతూ ఈ ధర్నా అని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తాజాగా గెలిచిన సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ సూరి రెడ్డి




**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు ప్రథమ శ్రేణి జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ఆవరణలో ఆదివారం జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన న్యాయ చైతన్య సదస్సులో మెజిస్ట్రేట్ కంబపు సూరి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. క్షణిక ఆవేశంలో చేసిన చిన్న పొరపాట్లు జీవితాన్ని నాశనం చేసే స్థాయికి దారి తీస్తాయని, అలాంటి సందర్భాల్లో రాజీ మార్గం ఎంచుకుంటే ప్రశాంత జీవితం సాధ్యమవుతుందన్నారు. రాజీ ద్వారా వివాదాలు పరిష్కారమైతే కక్షలు తగ్గి, సమాజంలో స్నేహభావ వాతావరణం పెంపొందుతుందని పేర్కొన్నారు.రాజీ పడదగిన కేసుల్లో కక్షిదారులు కోర్టుల చుట్టూ తిరగకుండా స్నేహపూర్వకంగా సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. నేరం తెలిసి చేసినా, తెలియక చేసినా నేరమేనని, ఇతరులకు ఇబ్బంది కలిగించే చర్యలకు ఎవరూ పాల్పడరాదని హెచ్చరించారు. అలాగే డొమెస్టిక్ వైలెన్స్, మనోవర్తి చట్టాలు, తెలియకుండా జరిగే నేరాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ న్యాయవాది అంకం సర్వేశ్వరరావు మాట్లాడుతూ.. లోక్ అదాలత్ ద్వారా కేసులు వేగంగా, ఖర్చు లేకుండా పరిష్కారం అవుతాయన్నారు. కొన్ని వివాదాలు పోలీస్ స్టేషన్ వరకు వెళ్లకుండానే ఫ్రీ లిటిగేషన్ కేసులుగా లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చని తెలిపారు. లోక్ అదాలత్ ఇచ్చే అవార్డు పై అప్పీల్‌కు అవకాశం ఉండదని స్పష్టం చేశారు.

## భాషామియా ఖర్మకి హాజరైన చింతకాని ప్రెస్ క్లబ్



**చింతకాని, మహా:** మహ మండలపరిధిలోని తిమ్మినేనిపాలెంగ్రామ బి ఆర్ యస్ గ్రామ శాఖ అధ్యక్షుడు షేక్ మదార్ తండ్రి బాషామియా ఇటీవల అనారోగ్యంతో మరణించారు. ఆదివారం ఏర్పాటు చేసిన ఖర్మ కార్యక్రమానికి చింతకాని ప్రెస్ క్లబ్ సభ్యులు మల్లీశ్వరి,అంబటి శాంతయ్య,కరుణాకర్, అశోక్, పిచ్చయ్య, సందీప్ రెడ్డి,కోటి, రాంబాబు పుల్లారావు, రణధీర్,రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య మహేష్ తదితరులు హాజరైనారు.

## ఐ ఎఫ్ టి యు జాతీయ సమావేశాలకు కొత్తగూడెం బృందం




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఈనెల 20 21 తేదీలలో బీహార్ రాష్ట్రం కేహల్గామ్ లో జరిగే ఐఎఫ్టియు జాతీయ జనరల్ కౌన్సిల్ కు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుంచి ప్రతినిధి బృందం పాల్గొన్నారు. ఈ సమావేశాలకు ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కే.సారంగపాణి, జె.సీతారామయ్య, రాష్ట్ర నాయకులు గౌని నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఎన్.సంజీవ్, జిల్లా కోశాధికారి మల్లికార్జునరావు పాల్గొన్నారు. సమావేశాలకు సంబంధించిన ప్రకటనను ఆదివారం విడుదల చేశారు. ఈ జనరల్ కౌన్సిల్లో సింగరేణి పర్మినెంట్ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై చర్చించడం భవిష్యత్తు కర్తవ్యాలని రూపొందించుకోవడం కార్యకలాపాల రిపోర్టుపై సమీక్ష చేసుకోవడం జరిగిందని స్థానిక నాయకులు తెలిపారు. కనీస వేతనం 30 వేలు, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తీర్మానం చేయడం జరిగిందని తెలిపారు. ఈ జనరల్ కౌన్సిల్లో సింగరేణి దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్న సమస్యపై పోరాటాలు నిర్వహించాలని ఆ క్రమంలో ఈ జనరల్ కౌన్సిల్ ఇచ్చిన పిలుపులో భాగంగా పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలియచేశారు.

# క్రీడాకారుల విజయాలు జిల్లాకు గర్వకారణం

## జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** క్రీడాకారులు సాధించిన పథకాలు విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. పాల్వంచ మినీ స్టేడియంలో ఆదివారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని ఇటీవల కాకతీయ యూనివర్సిటీ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన జిల్లా క్రీడాకారులను ఘనంగా అభినందించారు. పాల్వంచ మినీ స్టేడియంలో నిరంతరం సాధన చేస్తూ చాంపియన్‌షిప్ స్థాయి విజయాలు సాధించడం అభినందనీయమని ఆయన అన్నారు. ఈచాంపియన్‌షిప్‌లో ట్రైబల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ విద్యార్థినులు అధిక సంఖ్యలో పాల్గొని విజయాలు సాధించడం ప్రత్యేకంగా హర్షణీయమని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కాలేజ్ ప్రిన్సిపాల్ అనురాధ, ఫిజికల్ డైరెక్టర్ శ్వేతతో పాటు విజయం సాధించిన విద్యార్థినులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అలాగే అథ్లెటిక్స్‌లో క్రీడాకారులను శిక్షణనిచ్చి తీర్చిదిద్దుతున్న అథ్లెటిక్స్ కోచ్ నాగేంద్ర, సెక్రటరీ మహీధర్‌లకు కూడా జిల్లా కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. గిరిజన విద్యార్థినుల్లోని క్రీడా ప్రతిభను వెలికి తీస్తూ వారికి సరైన మార్గనిర్దేశం అందిస్తున్న అధ్యాపకులు, అధికారుల కృషి ప్రశంసనీయమని ఆయన అన్నారు. వారి నిరంతర కృషి ఫలితంగానే జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర, విశ్వవిద్యాలయ స్థాయిలో క్రీడాకారులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని తెలిపారు.పాల్వంచ మినీ స్టేడియంలో ఇటీవల నిర్వహించిన ఎస్‌జీఎఫ్ టెన్నిస్ రాష్ట్రస్థాయి మీట్‌లో పాల్గొన్న క్రీడాకారులను కూడా జిల్లా కలెక్టర్ అభినందించారు. రాష్ట్రస్థాయిలో జిల్లా క్రీడాకారులు పాల్గొని ప్రతిభ చూపించడం భవిష్యత్తులో మరింత ఉన్నత విజయాలకు దారితీస్తుందని అన్నారు. టెన్నిస్ సీనియర్ ప్లేయర్ అన్నం వెంకటేశ్వర్లు జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో విజయం సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావడం గర్వకారణమని పేర్కొంటూ కలెక్టర్ ఆయనను ప్రత్యేకంగా సత్కరించారు. ఈ విజయం యువ క్రీడాకారులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, క్రీడల్లో ప్రతిభ కనబరిచే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం తరపున పూర్తి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామరెడ్డి, విద్యార్థులు, క్రీడాకారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలి



**ఖమ్మం, మహా:** గ్రామాలలో నూతనంగా గెలిచిన సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని చూరగొనాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో నూతనంగా ఎన్నికైన సీపీఎం ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాలకు విడుదల చేయాల్సిన నిధుల విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పోరాటాలు నిర్వహించి, గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అట్టడుగున ఉన్న పేదలను గుర్తించి, అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని హితవు పలికారు. ఎంతో నమ్మకంతో ఓట్లు వేసిన ప్రజల విశ్వాసాన్ని వొమ్ము చేయకుండా, వారి హక్కులను కాపాడడంలో రాజీలేని ఉద్యమాలు చేయాలని, గెలిచినా ఓడినా ప్రజల మధ్య ఉంటూ వారికి అందుబాటులో ఉండాలని దిశానిర్దేశం చేశారు.

# గాడ్సే వారసులకు గాంధీ అంటే గిట్టదు

* ప్రజా సంక్షేమాన్ని తుంగలో తొక్కిన మోదీ సర్కార్
* ఉపాధి హామీ పథకంపై కేంద్రం కక్షసాధింపు
* డీసీసీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్
* గాంధీ విగ్రహం సాక్షిగా కాంగ్రెస్ నిరసన





**ఖమ్మం, మహా:** కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మహాత్మా గాంధీని చంపిన గాడ్సే వారసత్వాన్ని పుణికిపుచ్చుకుందని, ఆ పార్టీ అనుసరిస్తున్న విధానాలే అందుకు నిలువెత్తు సాక్ష్యాలని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఏఐసీసీ పిలుపు మేరకు, టీపీసీసీ ఆదేశానుసారం ఖమ్మం నగరంలోని గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ శ్రేణులు భారీ ఎత్తున నిరసన కార్యక్రమాన్ని చేపట్టాయి. గాంధీ విగ్రహం సాక్షిగా కేంద్ర ప్రభుత్వ వైఖరిని ఎండగట్టిన ఈ ధర్నాలో నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, ఏబ్లాక్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, మాజీ డీసీసీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొని బీజేపీ ప్రభుత్వంపై విమర్శనాస్త్రాలు సంధించారు. గత 11 ఏళ్ల బీజేపీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో కాకుండా పేదరికం దిశగా పయనిస్తోందని, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ పేదవాడి నడ్డి విరుస్తున్న ఈ ప్రభుత్వాన్ని దేశం నుండి బహిష్కరించాల్సిన సమయం ఆసన్నమైందని వారు పిలుపునిచ్చారు.కాంగ్రెస్ హయాంలో గ్రామీణ పేదరిక నిర్మూలనకు, ఆకలి మరణాల నివారణకు అప్పటి ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టబద్ధం చేసిందని, నేడు మోదీ ప్రభుత్వం ఆ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ పేదల పొట్ట కొడుతోందని కాంగ్రెస్ నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. పథకం పేరు నుండి మహాత్మా గాంధీ పేరును తొలగించడానికి ప్రయత్నించడం బీజేపీకి గాంధీ సిద్ధాంతాల పట్ల ఉన్న వ్యతిరేకతను సూచిస్తోందని మండిపడ్డారు. ఉపాధి హామీ చట్టాన్ని నీరుగార్చి పేదలను రోడ్డున పడేస్తున్న ఈ రాక్షస వైఖరిని కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తూ బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. గాంధీ ఆశయాలను కాలరాస్తున్న వారికి అధికారంలో ఉండే హక్కు లేదని ఈ సందర్భంగా నేతలు స్పష్టం చేశారు.అనంతరం జరిగిన సమావేశంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీలు పోట్ల నాగేశ్వరరావు, బాలసాని లక్ష్మీనారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ యరగర్ల హనుమంతరావు తదితరులు ప్రసంగిస్తూ మోదీ సర్కార్ అవలంబిస్తున్న ద్వంద్వ వైఖరిని ఎండగట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పులిపాటి వెంకయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్, సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, అనుబంధ సంఘాల నేతలు, కార్పొరేటర్లు మరియు పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేరేపల్లిలో ఎన్ఎస్ఎస్ శిబిరంపారిశుద్ధ్య పనులు నిర్వహించిన కళాశాల విద్యార్థులు





**కారేపల్లి, మహా :** కారేపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో పేరేపల్లి లో శీతాకాల శిబిరాన్ని నిర్వహించారు. గ్రామంలో పారిశుద్ధ పనులను నిర్వహించారు. వీధులను ఊడ్చి గ్రామస్తులను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు రక్తహీనత పరిశుద్ధ లోకం పై విశ్రాంత సిహెచ్ఓ రమ కుమారి ఆహ్వానం కల్పించారు మహిళలకు ఐరన్ లోపంతో రక్తహీనత కు గురవుతారని ఐరన్ లోపానికి ఆకుకూరలు, సీ విటమిన్ గల వాటిని ఎక్కువ తీసుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయకుండా వ్యక్తిగతం మరుగుదొడ్లు వాడాలని, వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించాలని, భోజనానికి ముందు మల విసర్జన తర్వాత చేతులు పరిశుభ్రంగా కడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , ప్రిన్సిపాల్ ఎన్.విజయ కుమారి ప్రోగ్రాం అధికారిని సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## పంటలు నష్ట పోయానని మనస్థాపనతో రైతు ఆత్మహత్య



**కారేపల్లి, మహా:** అకాల వర్షాలతో పంటలు నష్టపోయి పెట్టుబడికి తెచ్చిన అప్పులు పెరిగిపోయాయనే మనస్థాపనతో రైతు పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం భల్లునగర్ తండాలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం... భల్లునగర్ నగర్ తండా చెందిన రైతు గుగులోతు నంద్యా(54) గతేడాది మిర్చి తెగుళ్లతో దిగుబడి రాక అప్పులు మిగిల్చింది. ఈ ఏడాది అయినా పంటలు పండి అప్పులు తీరతాయని ఆశపడితే, ఈ ఏడాది వేసిన పత్తి, మిర్చి ఆకాల వర్షాలతో దెబ్బతిని పోయాయి. దీంతో మనస్థాపానికి గురైన రైతు నందియా శుక్రవారం పురుగుల మందు సేవించాడు. దీనిని గమనించిన కుటుంబ సభ్యులు అతన్ని ఖమ్మం ప్రైవేటు ఆసుపత్రి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి ఆదివారం మృతిచెందాడు.

## యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య

**నేలకొండపల్లి,మహా:** ఓ యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడిన ఘటన చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని కోర్లగూడెం గ్రామానికి చెందిన జక్కులూరి శ్యామ్ (30) అనే యువకుడు ఆదివారం ఇంట్లో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడ్డాడు. వివాహం కావటం లేదని...మనస్థాపంతో ఉరేసుకుని ఆత్మహత్య కు పాల్పడినట్లు తండ్రి రాములు స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో మృతదేహం కు పోస్టుమార్టం ను నిర్వహించారు.

# అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలను సాధించండి

**ఖమ్మం, మహా:** విద్యార్థులు అపజయాలను గుణపాఠంగా మల్చుకొని విజయాలను సోపానం వేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఆదివారం బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సైన్స్ ఫెయిర్ ముగింపు కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ అనేక అపజయాల నుంచి గుణపాఠం నేర్చుకుని రైట్ సోదరులు విమానాన్ని కనిపెట్టారని, అదే విధంగా మన ఇస్రో ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ కూడా రెండు అపజయాల తర్వాత మాత్రమే చంద్రయాన్ 3 తో విజయం సాధించి చంద్రునిపై మన శాటిలైట్ దింపగలిగామని వివరించారు. స్థానికంగా లభించే పరిసరాల నుంచి ప్రపంచం మానవాళిని రక్షించే పెన్సిలిన్ తయారు చేసిన అలెగ్జాండర్ ఫ్లెమింగ్ గురించి వివరిస్తూ పిల్లలు తమ దైనందిన జీవితంలో ఎదురయ్యే సమస్యపరిష్కారాల దిశగా వారి ఆవిష్కరణలు ఉండాలని సూచించారు.900 మంది విద్యార్థులతో ఎగ్జిక్యూటివ్ ప్రదర్శింపచేసి, పదిహేను వేల మందికి పైగా విద్యార్థులు వీక్షించిన సైన్స్ ఫెయిర్ ను అందించిన జిల్లా విద్యాశాఖను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి థీమ్ నుండి సీనియర్ విభాగంలో, జూనియర్ విభాగంలో మొదటి బహుమతి పొందిన వారు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.ఈ రెండు రోజులలో హాజరైన 4500 మంది విద్యార్థులకు భోజనాన్ని, ఆప్యాయ అతిధ్యాన్ని ఇచ్చి, ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వారు అందించి, అందరి మన్ననలు పొందారు.అనంతరం విజేతలకు కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ




మెమెంటో, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారిణి చైతన్య జైని, జిల్లా సైన్స్ అధికారి ప్రభాకర్ రెడ్డి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# వైజ్ఞానిక ప్రదర్శనలో కూసుమంచి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**కూసుమంచి, మహా:** ఖమ్మం జిల్లాలో జరిగిన జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రెండు ద్వితీయ బహుమతులను సాధించారు. ఈనెల 21వ తేదీన బల్లేపల్లి ఎస్ ఎఫ్ ఎస్ పాఠశాలలో జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పలు విభాగాలకు విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. ఇందులో భాగంగా కూసుమంచి మండలం కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పలువురు విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వీరస్వామి, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొన్నారు.వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం అనే విభాగం, నీటి సంరక్షణ విభాగంలో ద్వితీయ స్థాయి బహుమతులు సాధించారు..1) పుట్టబంతి రాము ఎనిమిదవ తరగతి విద్యార్థి వ్యర్థాల నిర్వహణ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయం అనే భాగంలో నర్సరీలలో ప్లాస్టిక్ సంచుల వాడకానికి బదులుగా కొబ్బరి బోండాలలో మొక్కలను నాటవచ్చని దీని ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని నివారించి పర్యావరణాన్ని సంరక్షించొచ్చని చూపిన ప్రదర్శనలో ద్వితీయ బహుమతిని సాధించాడు. 2) ఎస్ జస్వంత్ ఎనిమిదవ తరగతి విద్యార్థి నీటి సంరక్షణ విభాగంలో ఆర్.ఓ వాటర్ ద్వారా జలాన్ని శుద్ధి చేసే క్రమంలో వృధా అయ్యే నీటిని పునర్వినియోగించే పద్ధతులను ప్రదర్శించడం ద్వారా ద్వితీయ బహుమతిని అందుకున్నాడు...బహుమతులు సాధించిన విద్యార్థులు, వారి గైడ్ టీచర్ అయిన జీవశాస్త్ర ఉపాధ్యాయురాలు లింగాల సరస్వతి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని చేతుల మీదుగా మెమొంటోలు, ప్రశంస పత్రాలను అందుకున్నారు.. జిల్లా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభను కనబరిచి రెండు ద్వితీయ బహుమతులను సాధించిన విద్యార్థులను, గైడ్ టీచర్ ను కూసుమంచి ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి, కూసుమంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి అధ్యాపక బృందం అభినందించారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రాయల వీరస్వామి తో పాటుగా ఉపాధ్యాయులు ఎస్.కె సర్వర్ మియా, జుబేదాబేగం, కృష్ణ, వెంకటేశ్వర్లు లు పాల్గొన్నారు.

# నిధుల కోతతో కార్మికుల మనసుకు గాయం:

**మణుగూరు, మహా:** సింగరేణి కార్మికులు తమ రక్తాన్ని చెమటగా మార్చి సంస్థకు గణనీయమైన లాభాలు సాధించి పెడుతుంటే, ప్రజా పాలన పేరిట ఏర్పడిన ప్రభుత్వం కార్మికుల కష్టార్జిత నిధులను కోత విధించడం సరికాదని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం మణుగూరు ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకట్ తీవ్రంగా విమర్శించారు. ఆదివారం టిబిజికేఎస్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సింగరేణి నిధులను రాష్ట్ర పథకాల ప్రచారం కోసం దుర్వినియోగం చేయడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కేసీఆర్ పాలనలో సింగరేణి ఆవిర్భావ వేడుకలు అత్యంత అట్టహాసంగా నిర్వహించారని, ప్రస్తుతం నిధులు తగ్గించి పేలవంగా వేడుకలు జరపడం సంస్థ అస్తిత్వానికీ, కార్మికుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనన్నారు. సంస్థ ప్రగతి, సంస్కృతి, సంప్రదాయాలు, పోరాట స్ఫూర్తికి ప్రతీకగా నిలిచే ఆవిర్భావ వేడుకలను తూ.. తూ.. మంత్రంగా నిర్వహించడం సింగరేణి సంస్థను, కార్మిక లోకాన్ని అవమానపరచడమేనని స్పష్టం చేశారు. పాలకులకు నిజంగా సంస్థ ఖ్యాతిని పెంపొందించాలనే ఉద్దేశం ఉంటే ఆవిర్భావ వేడుకలు అంబరాన్ని అంటేవని, నిధుల కోత వెనుక సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర దాగి ఉందని ఆరోపించారు.

# ఖమ్మం నగరానికి శిల్ప కళా వైభవం

* 5.04 ఎకరాల్లో శిల్పరామం ఏర్పాటుకు రంగం సిద్ధం
* ఖమ్మం నడిబొడ్డున కొలువుదీరనున్న సాంస్కృతిక వేదిక
* ఖమ్మం కీర్తి కిరీటంలో మరో మణిహారం..
* శిల్పరామం నిర్మాణానికి భూమి కేటాయింపు
* పర్యాటక రంగానికి ఊతమిచ్చేలా శిల్పరామం ప్రాజెక్టు
* ముఖద్వార నమూనాపై మంత్రి తుమ్మల కీలక ఆదేశాలు





**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, నగరవాసులకు మరో అద్భుతమైన కానుకను అందించబోతున్నారు. తెలంగాణ రాష్ట్ర వారసత్వ సంపదను, సంప్రదాయ కళలను భావి తరాలకు అందించడంతో పాటు, స్థానిక కళాకారులకు ప్రోత్సాహం కల్పించే లక్ష్యంతో నగరంలో 'శిల్పరామం' ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు కోసం ప్రభుత్వం ఐదెకరాలకు పైగా భూమిని కేటాయించడంతో పాటు, పనులను వేగవంతం చేయాలని మంత్రి అధికారులను ఆదేశించడం జిల్లా సాంస్కృతిక రంగంలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతోంది.ఖమ్మం నగర అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. జిల్లా కేంద్రంలో సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షిస్తూ, సంప్రదాయ హస్తకళలకు వేదికగా నిలిచే 'శిల్పరామం' నిర్మాణానికి మార్గం సుగమమైంది. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ప్రత్యేక చొరవతో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పట్టాలెక్కబోతోంది. ఖమ్మం అర్బన్ మండలం ఖానాపురం హవేలీ రెవిన్యూ పరిధిలోని సర్వే నెం. 94, 234లో గల 5.04 ఎకరాల ప్రభుత్వ భూమిని శిల్పరామం నిర్మాణం కోసం ప్రభుత్వం కేటాయించింది. ఈ భూ కేటాయింపు ప్రక్రియ పూర్తి కావడంతో నిర్మాణ పనులు ప్రారంభించేందుకు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.ఈ ప్రాజెక్టు ద్వారా స్థానిక శిల్పులు, హస్తకళాకారులు , జానపద కళారూపాల ప్రదర్శనకారులకు ఒక శాశ్వత వేదిక లభించనుంది. గ్రామీణ మరియు పట్టణ ప్రజల మధ్య సంస్కృతి వారధిగా శిల్పరామం నిలవనుంది. తెలంగాణ విశిష్టతను చాటిచెప్పే సంప్రదాయ వస్తువుల ప్రదర్శన, అమ్మకాలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలకు ఇది వేదిక కానుంది. ఈ కేంద్రం ద్వారా పర్యాటక రంగం గణనీయంగా అభివృద్ధి చెందడమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రి తుమ్మల ఆశాభావం వ్యక్తం చేశారు. కేవలం వినోదం కోసమే కాకుండా, విజ్ఞానదాయకమైన పర్యాటక కేంద్రంగా దీనిని తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోంది.శిల్పరామం ప్రాంగణం అత్యంత ఆకర్షణీయంగా ఉండాలని, ముఖ్యంగా దీని ముఖద్వారం తెలంగాణ శిల్పకళా వైభవాన్ని ప్రతిబింబించేలా ఉండాలని మంత్రి అధికారులకు సూచించారు. ఆధునిక హంగులు మరియు సాంప్రదాయ విలువలను సమన్వయం చేస్తూ ఎంట్రెన్స్ గేట్ డిజైన్‌ను సిద్ధం చేయాలని ఆదేశించారు. భూమి కేటాయింపుకు సంబంధించిన సాంకేతిక ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి, పనుల అంచనాలు మరియు టైమ్‌లైన్‌ను సిద్ధం చేయాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఖమ్మం నగరం రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో ఒక ప్రధాన సాంస్కృతిక కేంద్రంగా గుర్తింపు పొందుతుందని నగర ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం




**ఖమ్మం, మహా:** లోక్ అదాలత్ కార్యక్రమం ద్వారా ప్రజలకు సత్వర న్యాయం దొరుకుతుందని జిల్లా ఇంచార్జ్ ప్రధాన న్యాయమూర్తి, రెండవ అదనపు జిల్లా న్యాయమూర్తి అపర్ణ తెలిపారు. రాష్ట్ర హైకోర్టు ఆదేశానుసారం ఆదివారం న్యాయ సేవా సదన్ లో నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ను జిల్లా ఇంచార్జి ప్రధాన న్యాయమూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి వెంపటి అపర్ణ మాట్లాడుతూ రాజీ పడదగిన అన్ని క్రిమినల్, చెక్ బౌన్స్, మోటార్ ప్రమాద బీమా కేసులను అధిక సంఖ్యలో లోక్ అదాలత్ నందు పరిష్కరించడం జరిగిందని అన్నారు. న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించడం జరిగిందని, లోక్ అదాలత్ తో రాజీ చేసుకోవడం ద్వారా కక్షిదారులకు విలువైన సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కక్షిదారులు రాజీ పడడం ద్వారా ఇరు పక్షాలు గెలుపొందే అవకాశం ఉందన్నారు. ఇరుపక్షాలు గెలవడం ద్వారా ఇద్దరి మధ్య మంచి వాతావరణం నెలకొంటుందన్నారు.

# తప్పుడు ప్రచారం చేస్తే ఊరుకోం

* నాపై కుట్ర జరుగుతోంది.. చట్టపరంగా బుద్ధి చెబుతా
* ఆ కంపెనీతో నాకు ఎలాంటి సంబంధం లేదు
* రాజకీయ ఎదుగుదలను చూసి ఓర్వలేకే ఈ అబద్ధపు కేసులు
* ప్రెస్ మీట్‌లో బిజెపి జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు కీలక వ్యాఖ్యలు



**ఖమ్మం, మహా:** తన ఎదుగుదలను అడ్డుకోవడానికి ప్రత్యర్థులు నీచమైన రాజకీయాలకు పాల్పడుతున్నారని, అందులో భాగంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని పార్టీ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండిపడ్డారు. పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేక, కొంతమంది దుష్టశక్తులు ఏకమై తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీయాలని చూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఖమ్మం భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.వివాదాస్పద కంపెనీలో తనకు భాగస్వామ్యం ఉందని వస్తున్న వార్తలను ఆయన తీవ్రంగా ఖండించారు. "సదరు కంపెనీలో నాకు ఎటువంటి వాటా లేదు, ఎటువంటి భాగస్వామ్యం లేదు. కేవలం ఆ కంపెనీ వ్యక్తులు నాకు తెలుసు అన్న కారణంతో నన్ను ఈ కేసులోకి లాగడం అత్యంత దురదృష్టకరం" అని ఆయన స్పష్టం చేశారు.ప్రస్తుత పరిస్థితులపై స్పందిస్తూ, "ధర్మం ఎప్పుడూ నిజాయితీ పక్షాన ఉంటుంది. తాత్కాలికంగా అధర్మం గెలిచినట్లు అనిపించినా, తుది విజయం మాత్రం సత్యానిదే అవుతుంది" అని వ్యాఖ్యానించారు. చట్టంపై మరియు పోలీసు వ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని, విచారణలో భాగంగా పోలీసులు అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం ఇస్తామని, పూర్తిస్థాయిలో సహకరిస్తామని ఆయన తెలిపారు.దురుద్దేశపూర్వకంగా తనపై తప్పుడు ఆరోపణలు చేసిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. చట్టపరంగా పోరాటం చేసి తన నిర్దోషిత్వాన్ని నిరూపించుకోవడమే కాకుండా, తన ఆత్మగౌరవాన్ని దెబ్బతీసిన వారిపై పరువు నష్టం దావా వేస్తామని స్పష్టం చేశారు. రాజకీయాల్లో ఉన్నంత మాత్రాన ఎవరిపై పడితే వారిపై ఆరోపణలు చేయడం సరికాదని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు.చివరగా, తనను నమ్ముకున్న కార్యకర్తలు, మిత్రులు మరియు ప్రజలు అధైర్య పడకూడదని, సత్యం త్వరలోనే వెలుగులోకి వస్తుందని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతా పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్లు, నల్లగట్టు ప్రవీణ్ కుమార్, నాయకులు మందడపు సుబ్బారావు, వీరవల్లి రాజేష్ గుప్తా, సుదర్శన్ మిశ్రా, రజినీ రెడ్డి, మనీ, శ్రీకృష్ణ, రుద్ర గాని మాధవ్, మేకల నాగేందర్, తడుపునూరి రవీందర్ పాల్గొన్నారు

## పేద విద్యార్థులకు కార్పొరేట్ విద్య -వైరా ఎమ్మెల్యే

### మైనార్టీ గురుకులం లో ముగిసిన జోనల్ క్రీడలు





**కారేపల్లి, మహా:** పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించడానికి గురుకుల వ్యవస్థను పటిష్ఠం చేస్తున్నట్లు వైరా ఎమ్మెల్యే మాలతి రామదాసు నాయక్ అన్నారు. కారేపల్లి మైనార్టీ గురుకులంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న జోష్ 3 జోనల్ గేమ్స్ ఆదివారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి హాజరైన వైరా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. విద్యతోపాటు క్రీడల ఆవశ్యకతను గుర్తించి పాఠశాల స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు క్రీడా నిర్వహణకు పూనుకుందన్నారు. క్రీడా పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. ఖోఖో, వాలీబాల్, టెన్నికైట్, అథ్లెటిక్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్ఎల్సీ అరుణ కుమారి, సింగరేణి సీఐ సాగర్, ఎస్సై గోపి, జీపీ సెక్రటరీ కృష్ణవేణి, ప్రిన్సిపాల్స్ సావిత్రి, శైలజ, అఖిల, సీతామహాలక్ష్మి, అర్విన్ ,బిపాషా, గీత, జ్యోతి, సంగీత తదితరులులపాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా 3054 కేసులు పరిస్కారం

**ఖమ్మం, మహా:** జిల్లావ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ కు విశేష స్పందన లభించిందని, వీటి ద్వారా 3054 కేసులు పరిష్కారమయ్యాయని, 63 సైబర్ క్రైమ్ కేసుల్లో 35 లక్షలకు పైగా రిఫండ్ మొత్తాన్ని బాధితులకు అందజేశారని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు.లోక్ అదాలత్ ద్వారా రాజీకి అవకాశం ఉండి పరిష్కరించిన 3054 కేసుల్లో ఎఫ్ఐఆర్ కేసులు 478, ఈ పెట్టి కేసులు 947, డ్రంకెన్ అండ్ డ్రైవ్ కేసులు 1629, సైబర్ కేసులు 63 పరిష్కరించడం ద్వారా 35,11,026/ రూపాయలు బాధితులకు అందజేశారని తెలిపారు.రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించి కేసుల పరిష్కారానికి కృషి చేసిన పోలీస్ అధికారులను, సిబ్బంది పోలీస్ కమిషనర్ అభినందించారు. అదేవిధంగా లోక్ అదాలత్ సద్వినియోగం సహకరించిన న్యాయవాదులు, కక్షిదారులు, న్యాయసేవాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు మాక్ డ్రిల్‌ను ప్రయోగాత్మకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

**ఖమ్మం, మహా:** ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు వాటిని సమర్థవంతంగా ఎలా ఎదుర్కోవాలి అనే అంశాలపై నేడు (డిసెంబర్ 22న) ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జిల్లా కేంద్రంలో ప్రయోగాత్మక రీతిలో ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. వరదలు, పరిశ్రమ ప్రమాదాల మాక్ డ్రిల్ నిర్వహణపై ఆదివారం అదనపు కలెక్టర్, సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ విపత్తులు సంభవించిన సమయంలో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం నివారించేందుకు చేపట్టాల్సిన తక్షణ చర్యలపై సన్నద్ధతను పెంచేందుకు వీలుగా జాతీయ విపత్తుల నిర్వహణ సంస్థ ఆదేశాలనుసారం మాక్ ఎక్సర్సైజ్ నిర్వహిస్తున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాలోని 2 ప్రదేశాలలో మాక్ డ్రిల్ నిర్వహించడం జరుగుతుందని, ఖమ్మం బొక్కలగడ్డ ప్రాంత ప్రజలను రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రానికి తరలించడం, ఖమ్మం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో గ్రౌండ్ ఫ్లోర్ పేషెంట్లను టాప్ ఫ్లోర్ కు తరలించడం మాక్ ఎక్సర్సైజ్ గా చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ ఎక్సర్ సైజ్ కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో లైవ్ స్ట్రీమింగ్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. మాక్ డ్రిల్ లో భాగంగా వరదల కారణంగా బొక్కల గడ్డ మునిగిపోతుందని ఉదయం 9 గంటలకుసమాచారం జిల్లా కంట్రోల్ రూమ్ కు అందుతుందని, ఆ సమాచారం రాగానే ఏ శాఖలను అలర్ట్ చేయాలి, క్షేత్రస్థాయిలో ఫీల్డ్ లెవెల్ సహాయం వెంటనే ఎలా అందించాలి, ప్రజలను ఎలా త్వరగా ఖాళీ చేయించాలి వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించిన అదనపు కలెక్టర్ పలు సూచనలు చేశారు.

